Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 16 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 02 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట

రెండు వారాలపాటు

చర్యలు నిలిపివేత

హైకోర్టు ఆదేశాలు

# పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో'

ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వడంతో ప్రజల్లో ఆనందం


గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదు

వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదు

నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన

మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు.





## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

మనమే ఐదు సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలి

బిజెపి అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణలో కేంద్రమంత్రి వర్మ

పార్టీ కోసం తనవంతుగా కష్టపడి పనిచేశానన్న పురందేశ్వరి



## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



## కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి

ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

బిజెపిలో పాత, కొత్త భేదం లేదు

స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం

యువత ,మహిళలు పార్టీలోకి రావాలి

కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం

బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు

బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.



# పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్

ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి

ఇకముందు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి

గతంలో ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి

ప్రమాదస్థలిని పరిశీలించి....అధికారులతో సిఎం సమీక్ష

ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు.

## మరోమారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

కూటమి అక్రమాలను ఎండగట్టడమే లక్ష్యం

వైసీపీ యూత్ వింగ్‌తో భేటీలో జగన్ ప్రకటన



అమరావతి:మరోమారు రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి అధికార కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తానని వైకాపా అధినేత జగన్ ప్రకటించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అఖండ మెజారిటీతో గెలవడానికి ప్రధాన కారణాల్లో వైఎస్ జగన్ సుదీర్ఘ పాదయాత్ర ఒకటి అని నిస్సందేహంగా చెప్పచ్చు. 3 వేల 648 కిలోమీటర్ల మేర 341 రోజులు జరిగిన ఈ పాదయాత్ర ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పాలి. ఈ పాదయాత్రకు వచ్చిన రెస్పాన్స్ అప్పట్లో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్ కానుందని తెలుస్తోంది. 2029 ఎన్నికలకు ముందు మరోసారి పాదయాత్ర చేస్తానని ప్రకటించారు జగన్. మంగళవారం తాడేపల్లిలో వైసీపీ యూత్ వింగ్ తో భేటీ అయినా జగన్ ఈమేరకు సంచలన నిర్ణయం ప్రకటించారు. యూత్ వింగ్ పార్టీలో క్రియాశీలకమైందని.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని అన్నారు జగన్. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని.. లీడర్లుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు జగన్. వచ్చే ఎన్నికలకు ముందు ఎలాగో తన పాదయాత్ర ఉంటుందని.. అప్పుడు సోషల్ మీడియా యాక్టివిస్టులు ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి కలుస్తానని అన్నారు జగన్.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం




విజయవాడ: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మంగళవారం విజయవాడ బీజేపీ కార్యాలయంలో శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పనిచేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పీవీఎన్ మాధవ్ కూడా నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు. అప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి.. వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు. ఇకపోతే రాజకీయాల్లో స్వలాభాపేక్ష ఏ రోజూ తాను చూసుకోలేదని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. తన రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదన్నారు. తనను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని తాను ఆశిస్తున్నానని ఎంపీ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికయ్యారు. బీజేపీ జెండాను మాధవ్‌కు ఇచ్చి.. పార్టీ బాధ్యతలను పురంధేశ్వరి అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురందేశ్వరి మాట్లాడారు. '2013లో బీజేపీలోకి నేను వచ్చాను. బీజేపీలోకి వచ్చిన నాటి నుంచి నాకు పార్టీ గౌరవం ఇస్తోంది. అన్ని విధాలుగా నాకు గౌరవం ఇచ్చిన పార్టీకి కృతజ్ఞతలు. పీవీఎన్ మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట యోధులు. చలపతిరావు నుంచి పట్టుదల, ఎలా ముందుకు వెళ్లాలో నేర్చుకున్నాను. వెంకయ్య నాయుడు నుంచి చనువు, చొరవ నేర్చుకున్నాను. ఏపీ బీజేపీకి జీవితం అంకితం చేసిన నాయకుల నుంచి నేను చాలా నేర్చుకున్నా. నన్ను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలు ఇరువురికి నా ధన్యవాదాలు' అని రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి చెప్పారు. కార్యకర్త సహకారం లేకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవడం సాధ్యం కాదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా రెండేళ్లల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేశా. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించా. స్వలాభాపేక్ష ఏ రోజూ నేను చూసుకోలేదు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. నా రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఒకొక్క మాట ఆచితూచి మాట్లాడాలి' అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు. గత రెండేళ్లుగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి పని చేసిన విషయం తెలిసిందే.

## పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం



రాజమండ్రి: పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని.. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వటం వల్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. నూటికి 13 మందికి పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని అన్నారు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. 'అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం.. ఆదాయం పెంచుతామని' వెల్లడించారు. పెరిగిన ఆదాయం పేదలకు పంచి అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పుకొచ్చారు. తన తల్లి పడిన కష్టం ఏ మహిళకూ ఉండకూడదని ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు చంద్రబాబు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పింఛన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు సేవా భావంతో ఉండాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు. ఎన్డీయే కార్యకర్తలు దగ్గరుండి మరీ లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు. 'డ్రగ్స్, గంజాయి విక్రయించే వారి తాట తీస్తా. ఆడబిడ్డపై చేయివేసే వారికి అదే చివరి రోజు. రౌడీయిజాన్ని సహించను' అని తీవ్రంగా హెచ్చరించారు. 'సాధారణ కుటుంబంలో పుట్టి దేవుని కృప వల్ల అంచెలంచెలుగా అభివృద్ధి చెందాం. డాక్టర్ అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి జన్మించి తరతరాలు గుర్తుండే రాజ్యాంగాన్ని రచించారు. లక్ష బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాం. రూ.10లక్షల కోట్ల అప్పులు తీర్చాలని' అన్నారు. పోలవరాన్ని వైసీపీ భ్రష్టుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని 2027కి పూర్తి చేసే అదృష్టం దేవుడు తనకే ఇచ్చారన్నారు. డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గోదావరి పుష్కరాలు మూడోసారి తానే చేయబోతున్నానని.. కనీవినీ ఎరగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పాయకరావుపేట హాస్టల్‌లో సరిగ్గా భోజనం పెట్టని ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. వివేకా మృతిపై ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేస్తే గొడ్డలి పోటుగా నిర్ధారించామని అన్నారు. రౌడీషీటర్‌ను పలకరించటానికి జగన్ వెళ్లి రౌడీయిజం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ కారు కిందపడి చనిపోతే కుక్కను లాగినట్టు పక్కన లాగి పాడేశారన్నారు. 'నా జీవితంలో నేను ఎక్కడా ఎవర్ని కొట్టలేదు, నాపై కేసులు లేవు. ప్రజలను కాపాడేందుకు నేరస్తులతో రాజకీయ పోరాటం చేస్తున్నా. నేరస్తులకు ఓటు వేసి గెలిపిస్తారా' అని సీఎం ప్రశ్నించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి నూరు శాతం సేవలు అందిస్తామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది తలసరి ఆదాయం రూ.30వేలు పెంచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట



అమరావతి: సింగయ్య మృతి ఘటనలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. జగన్‌తో పాటు ఇతరులపై నమోదైన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు కోర్ట్ ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. అయితే ఇప్పటికే ఈ కేసును బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. అందువల్ల తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరఫు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది. కాగా, ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వృద్ధుడు మృతిచెందాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. తొలుత జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడు చనిపోయాడని వార్తలు వచ్చినప్పటికీ నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే సింగయ్య పడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో జగన్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది.

# కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం



హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

# పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్



సంగారెడ్డి: పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవాలన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి




హైదరాబాద్: ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, పాల్గొన్నారు.



Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

## పాశమైలారానికి ఎవరు బాధ్యులు ?

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. పొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు.. రోజూలాగు డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే వీడ్కోలు పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపుకైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాధలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధులేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవులే లక్ష్యంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రికి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి..వాటిని సక్రంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం రాలేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఛాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బిజెపి అధ్యక్షుడు ఎవరు..బిసియా, బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బిసిలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి. ప్రాణానికి కులమతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాతి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. ఇక ఇక్కడ కార్మికులే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్
ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం మరువకుండానే అనంతలోకాలు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్నంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్వహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అంతేకాదు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాల బారినపడి కార్మికులు మృతిచెందిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇవన్నీ ఇకనుంచి బంద్ కావాలి. క్షేత్రస్తాయిలో ఒక్కో పరిశ్రమను అడుగడుగునా తనిఖ్ఙ చేయాలి. నిపుణుల బృందంద పరిశీలించాలి. అప్పుడే ప్రమాదాలను కొంతయినా నివారించగలుగుతామని గుర్తించాలి.

## సిగాచి పరిశ్రమలో 45కు చేరిన మృతుల సంఖ్య

పటాన్‌చెరు: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. రియాక్టర్ పేలుడుతో ఇప్పటివరకు 45 మంది మరణించారు. వివిధ దవాఖానల్లో మరో 31 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే మరణించినవారిలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను గుర్తించగా, మరో 20 గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. సోమవారం జగన్మోహన్, రామ్‌సింగ్ రాజ్‌బర్, శశిభూషణ్ కుమార్ మృతిచెందినట్లు గుర్తించగా, తాజాగా మరో ఆరుగురి
పేర్లను అధికారులు ప్రకటించారు. లగ్నజిత్ దౌరి, బీ.హేమ సుందర్, రుక్సానా కతూన్, జీ.నికిల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, పొలిషెట్టి ప్రసన్నగా గుర్తించారు. డీఎన్ఏ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉన్నది. అయితే మృతుల సంఖ్య 55కు పెరిగే అవకాశం ఉంది. బాయిలర్ పేలడంతో మూడంతస్తుల అడ్మినిస్ట్రేన్ భవనం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ శిథిలాల కింద 20 మంది
కార్మికులు చిక్కుకున్నారు. వారి కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా, ÷ర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ధ్వంసమైన ఎ÷-లాంట్‌ను పక్కకు తొలగించారు. కాగా, ప్రమాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఉదయం అధికారిక ప్రకటన చేశారు. మొత్తం 47 మంది గల్లంతయ్యారని, ఇప్పటి వరకు 26 మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయని తెలిపారు. 20 మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని చెప్పారు.
27 మంది కార్మికుల ఆచూకీ తెలియాలేదన్నారు. తీవ్ర గాయాలతో 35 మందికి దవాఖానల్లో చికిత్స అందుతున్నదని, అందులో 11 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. 57 మంది సురక్షితంగా ఇంటికి వెళ్లారని తెలిపారు.

## హరిత రాయబారులకు వేతనం 12000 ఇవ్వాలి..!



**ఆరు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలి**

**ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన హరిత రాయబారులు**

**త్వరలో జీతాలు పడతాయని ఎమ్మెల్యే హామీ**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జులై 1 -**

: గ్రామీణ ప్రాంతాలలో చెత్త సేకరణ చేయనున్న హరిత రాయబారులు, గ్రీన్ కార్డు మరియు ఆటో డ్రైవర్లకు గౌరవ వేతనం 12 వేల రూపాయలు జీతం ఇవ్వాలని హరిత రాయబారులు పబ్బతి స్వామన్న, బి .రాము, జి .మహేష్ లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో జీతాలు పెంచాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఇల్లు గడవకపోవడంతో చాలా కష్టంగా ఉందని కుటుంబ పరిస్థితులు అగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం రోజు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు చెత్త సేకరణ చేస్తూ ఉండడంతో ఇతర కూలీ పనులకు వెళ్లే అవకాశం లేకపోవడంతో హరిత రాయబారుల
పరిస్థితి దీనా
వ్యవస్థ స్థితిలో ఉందని తక్షణమే ఆరు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు గౌరవ వేతనం నేరుగా తమ ఖాతాలోకి నగదు జమ చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే హరిత రాయబారుల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని త్వరలో మీకు జీతాలు విడుదల చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెమాన్, అల్లూరు, కోనేటమ్మ పల్లె తదితర గ్రామాలకు చెందిన హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై1**

సి.బెళగల్ మండల వ్యాప్తంగా మంగళవారం అధికారులు ముమ్మరంగా పింఛన్ల పంపిణీ చేశారు.ఉదయం ఏడు గంటల సమయం నుండే సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి పకడ్బందీగా పింఛన్ల పంపిణీ చేశారని తెలిపారు. కొన్ని గ్రామాలలో ఉదయం 10 గంటల తర్వాత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సాంకేతిక సమస్యలు తలెత్తిన రాత్రి 7 వరకు పింఛన్ల పంపిణీ నిర్వహించారు. సచివాలయాల పరిధిలో విధులు నిర్వహించే ఏఎన్ఎంలకు మంగళవారం బదిలీల కౌన్సిలింగ్ ఉండడంతో పింఛన్ల పంపిణీ జాప్యం జరిగిందని అధికారులు తెలిపారు. పింఛన్లు అందు కోలేనివారు బుధవారం రోజున మిగిలిన పింఛన్లు పంపిణీ చేస్తా మని అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 7018 పెన్షన్లు ఉండగా 6475 పింఛన్లు పంపిణీ చేశారు.మండలంలోని చాలా గ్రామాల్లో సచివాలయ సిబ్బందిఇళ్ల వద్దకు వెళ్లకుండా , కిరాణా షాపుల దగ్గర, బస్టాండ్ ఆవరణంలో లబ్ధిదారులను పిలుచుకొని పంపిణీ చేశారు. మరికొన్ని గ్రామాల్లో లబ్ధిదారులను సచివాలయం దగ్గరకు పిలిపించుకొని పంపిణీ చేయడం గమనార్హం.



## తెలంగాణకు మరణశాసనం కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలే

**హైదరాబాద్:** తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది.. నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు



కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం.. పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్తున్న అబద్ధాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరకి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణనీ ఇరకటంలోకి నెట్టిండు.. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తె ఏం ఇస్తావు అన్నట్టు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ లకు వేతనాల పెంపుకై జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి కే వెంకటమ్మ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిఐటియు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 1 మంగళవారం**



అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ మహాసభ జరిగింది ఈ సభకు కే శైలజ అధ్యక్షత వహించినారు ముఖ్య అతిథులుగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కే వెంకటమ్మ ప్రాజెక్టు కార్యదర్శి బి గోవర్ధనమ్మ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రభుత్వ సంస్థలు ఏళ్ల తరబడి గర్భవతులకు బాధితులకు జీరో సిక్స్ పిల్లలకు ఈడు పిల్లలకు వీరికి పౌష్టికాహారం బాలామృతం పాలు గుడ్లు అనేక రకాలుగా సేవలందిస్తున్నారని కరోనా సమయములో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు అందించారని రక్తహీనత ఉన్నవారికి రక్త అభివృద్ధి అయ్యేవరకు కృషి చేస్తారని ఇటువంటి శ్రామిక మహిళలకు కనీస వేతనం లేక గ్రాత్యుటీ లేక పెన్షన్ లేక మెడికల్ సెలవు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూస్తుందని ప్రస్తుతం ధరలు పెరుగుదల దృశ్య వేతనాలు పెంచటం లేదని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి వాళ్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాట్యూటీ పెన్షన్ ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ నరేంద్ర మోడీ గారు అంగన్వాడీ మహిళల పట్ల శ్రద్ధ చూపడం లేదని పార్లమెంట్లో వేతనాలు గురించి మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తపరిచారు కేంద్రంలో రాష్ట్రంలో పలుమార్లు ప్రభుత్వాలు మారిన అంగన్వాడి శ్రామిక మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు కూటమి ప్రభుత్వం అంగన్వాడీలు చేపట్టిన 42 రోజుల సమ్మెలో ప్రస్తుత సీఎం విద్యాశాఖ మంత్రి అంగన్వాడీలకు కనీస వేతనం ఇస్తామని గ్రాచ్యూటీ పెన్షన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ సంవత్సరం దాటిన అంగన్వాడీ మహిళల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని అన్నారు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల వేతనాల పెంపుపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నందున మరియు కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ చట్టాలను కార్మిక వ్యతిరే కంగా తెచ్చారని అందువల్ల జూలై 9న అంగన్వాడీల వేతనాల పెంపు కొరకు పెన్షన్ గ్రాజువిటీ కొరకు దేశవ్యాప్తంగా చేపట్టిన అంగన్వాడీల సమ్మె జయప్రదం చేయాలని వర్కర్స్ కు హెల్పర్స్ కు పిలుపునిచ్చారు

అనంతరం ఎమ్మిగనూరు ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కే శైలజ ఉపాధ్యక్షులు బి నీరజ ఉపాధ్యక్షులు అరుణ ప్రధాన కార్యదర్శి బి గోవర్ధనమ్మ సహాయ కార్యదర్శి ఎస్ నాగలక్ష్మి సహాయ కార్యదర్శి బి పద్మ సహాయ కార్యదర్శి ఎం మల్లేశ్వరి యు యం నాగలక్ష్మి కమిటీ సభ్యులు వరలక్ష్మి తులసి లతా బండ విజయలక్ష్మి శారద లక్ష్మీదేవి షమీం జయమ్మ పూర్ణ జై తూన్ హేమలత తదితరులను కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దుకై జూలై 9న దేశవ్యాప్త సమ్మెను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయండి

**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దుకై జూలై 9న దేశవ్యాప్త సమ్మెను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయండి మున్సిపల్ కమిషనర్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**




మున్సిపల్ కార్మికులు జూలై 9న కార్మిక చట్టాలు అమలు చేయడానికి దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మెకు సిద్ధం కావాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి రాముడు ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే ఇస్మాయిల్ జి నాగరాజు మాట్లాడుతూ బ్రిటిష్ వారితో పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం 44 ఉన్న చట్టాలను కేవలం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను అమలు చేయడానికి ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్నారని అందువల్ల కనీస వేతన హక్కు చట్టం సభ్య హక్కు చట్టం సామాజిక భద్రత చట్టం ఎనిమిది గంటల పని విధానం హక్కు చట్టం తదితర చట్టాలను కార్మికులు పోరాడి సాధించుకున్నారని ఈ చట్టాలను నరేంద్ర మోడీ రద్దు చేయడం వల్ల కార్మికులకు పూర్తిస్థాయిలో నష్టం జరుగుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్షత చూపుతూ జూన్ మొదటి వారంలో ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 10 గంటలు మరియు 12 గంటలు పని విధానం చేయాలని అలాగే మహిళా శ్రామికులు కార్మికులు రాత్రి డ్యూటీ చేయాలని కూటమి ప్రభుత్వం మంత్రి మండలి నిర్ణయం చేయడం మహిళా సాధికారతను అవమానించడమేనని సిఐటియు నాయకులు

తెలిపారు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల అమలుకై జూలై 9న మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు ఈ. కాజా కార్యక్రమంలో కాజా కాజా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బికేసన్న కే రాజమ్మ .

# ఓటేరు పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సచివాలయం సిబ్బంది పింఛన్లు క్రమం తప్పకుండా ప్రతి నెల లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జులై 1**



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా...ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుపతి రూరల్ ఓటేరు పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,59, 732 మంది ఫించన్ దారులకు సుమారు 111.45 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తిరుపతి రూరల్ ఓటేరు గ్రామ పంచాయితీ నందు మునెమ్మ వృద్ధాప్య పెన్షన్ రూ.4000, వితంతు పెన్షన్ కింద ఈశ్వరీ సుబ్రహ్మణ్యం రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్



సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, ఎంపిడిఓ రామచంద్ర, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్మశానం కబ్జా దారికొచ్చింది.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జులై 1 మంగళవారం పట్టణంలోని హిందూ శ్మశాన వాటికలో రోడ్డు నిర్మించాలని గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఇందుకు వైసీపీ, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇందుకు తొమ్మిది లక్షలు చేతులు మారాయని ఆరోపణ వచ్చింది. మున్సిపల్ తీర్మానం ఆమోదించేరోజు రెండు పార్టీలు మౌనంగా ఉండి విషయం బయటకు వచ్చిన తర్వాత తొమ్మిది లక్షల లావాదేవీలు బయటకు వచ్చాయి. ఇదంతా మున్సిపల్ కమిషనర్ కు తెలియకుండా జరగదు. నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో శ్మశానంలో రోడ్డు తీర్మానాన్ని రద్దు చేసినా... జరిగిన అక్రమం పై కమీషనర్ ను నిలదీయాల్సింది పోయి ఇరు పార్టీలు ఉద్దేశపూర్వకంగా బీజేపీ ఖండువా పై ప్రయోజనం లేని చర్చ చేసి ప్రచారం చేసుకొన్నారు. హిందూ శ్మశానంలో ఇంకా కొన్ని గుడిసెలు ఆక్రమణలు వున్నాయి. ఈ గుడిసివాసులకు రిజిస్ట్రేషన్ వేరే సర్వే నెంబర్ లో చేసి స్థలం శ్మశానం లో చూపించి దొంగ రియల్టర్ మోసం చేశాడు. ఇటువంటి దుర్మార్గుల పై కమిషనర్ పోలీస్ కేసులు నమోదు చేయాలి.. కాని...కమీషనర్ ఆక్రమణల పై ఎటువంటి చర్యలు తీసుకోడని ఆక్రమణ దారులకు తెలుసు...తనపై ఉన్న తాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోరని కమీషనర్ కు తెలుసు. కోనేరు నాగేంద్ర ప్రసాద్

# అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోండి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 01.**





నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో నిర్మిస్తున్న భవనాలు, నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని 45 వ వార్డు లోని శివజ్యోతినగర్, ప్రగతి నగర్, అయ్యప్ప కాలని, అంధుల శరణాలయం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను కార్పొరేటర్ అనీష్ రాయల్, వివిధ శాఖల అధికారులతో కమిషనర్ పరిశీలించారు. శివజ్యోతి నగర్ వద్ద వేసిన కొత్త రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేయడం, మద్యం సేవిస్తున్నారని, రోడ్లలో గుంతలు ఎక్కువగా ఉన్నాయి పూడ్చాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల సాయంతో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించి నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రగతి నగర్, అయ్యప్ప కాలనీల్లో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డులోని ఓరియన్ హోటల్ నుండి మురుగునీటి కాలువల్లో కలుస్తున్న వ్యర్థాలను అరికట్టి తగు చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసీపీ మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేయాలి :



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 1 :**



జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఏ పి ఐ ఐ సి ప్యాకేజీ 5 , ఎ డి బి రోడ్లు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డెప్యూటీ తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# చందమామలా మెరిసిపోతారు..!







పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మనకు తెలుసు. పండ్లలోని పోషకాలు.. మన ఆరోగ్యాన్ని సంరక్షించడానికే కాదు సౌందర్య పోషణకూ సహాయపడతాయి. మనం ఆరెంజ్, బొప్పాయి వంటి పండ్లను తొక్క తీసి తింటూ ఉంటాం. వారిని వ్యర్థాల్లో భావించి.. డస్ట్‌బిన్‌లో పారేస్తూ ఉంటాం. అయితే మీరు పెద్ద తప్పు చేస్తున్నట్లే. మీరు చెత్త అనుకునే పండ్లలో మీ అందాన్ని రెట్టింపు చేసే అనేక పోషకాలు నిండి ఉన్నాయి. కమల తొక్కల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది, నల్ల మచ్చలను తగ్గించడానికి, మీరు యంగ్‌లుక్‌లో మెరిసిపోవడానికి కొల్లాజెన్ సంశ్లేషణను ప్రోత్సహిస్తుంది. కమల తొక్కల్లోని న్యాచురల్ యాసిడ్స్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. మృతకణాలను తొలగిస్తుంది, మూసుకుపోయిన రంధ్రాలను క్లియర్ చేస్తుంది. మీకు ప్రకాశవంతమైన రంగును అందిస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు. కమల తొక్కలను ఎండబెట్టి.. పొడి చేయండి. రెండు స్పూన్ల పొడిలో పెరుగు, తేనె మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చల్లని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇది చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది, సహజంగా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. నిమ్మతొక్కలో ఉండే సిట్రిక్ యాసిడ్ డార్క్ స్పాట్‌లను తేలికపరచడానికి, చర్మపు రంగును సమం చేయడానికి, చర్మంలోని అదనపు నూనెను తొలగించడానికి తోడ్పడుతుంది. సిట్రిక్ యాసిడ్ సహజమైన బ్లీచ్‌లా పని చేస్తుంది. ఇది చర్మం పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది.. స్క్రబ్ తయారు చేయండి, నిమ్మతొక్క పొడిలో చక్కెర, ఆలివ్ నూనె మిక్స్ చేయండి. ఈ పొడితో ముఖం మీద సున్నితంగా వృత్తాకారంలో స్క్రబ్ చేయండి. దీన్ని 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చల్లని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటే.. మెరిసే, మృదువైన చర్మాన్ని పొందవచ్చు. బొప్పాయి తొక్కలు.. బొప్పాయి తొక్కలో పాపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి, ఇవి మృత చర్మ కణాలను తొలగించి చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. పాపైన్ క్రియారహిత ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడం, చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది, రంగును ప్రోత్సహిస్తుంది. బొప్పాయి తొక్కలను పేస్ట్ చేసి.. ముఖానికి అప్లై చేయండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. బొప్పాయి తొక్కలలోని ఎంజైమ్‌లు మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. వారానికి రెండుసార్లు ఈ ప్యాక్ వేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది. అరటిపండు తొక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ చర్మాన్ని తేమగా ఉంచుతాయి, మంటను తగ్గించడానికి, ఆరోగ్యకరమైన షైన్‌ను ప్రోత్సహిస్తాయి. అరటి తొక్కలో ఉండే లుటీన్ అనే పదార్థం చర్మాన్ని తేమగా ఉంచి, పోషణనిచ్చి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. అరటి తొక్క లోపలి భాగంతో మీ చర్మాన్ని కొన్ని నిమిషాల పాటు రుద్దండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. అరటి తొక్కలోని యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు.. యవ్వనమైన చర్మాన్ని ప్రోత్సహిస్తాయి. యాపిల్ తొక్కలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మాన్ని యాక్టివ్ చేస్తాయి, స్థితిస్థాపకతను మెయింటేన్ చేస్తాయి. ఈ తొక్కలోని యాంటీఆక్సిడెంట్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మం కణాలను రక్షిస్తాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా రక్షిస్తాయి. మీ ఛాయను ప్రోత్సహిస్తాయి. ఆపిల్ తొక్కలను నీటిలో ఉడకబెట్టి మెత్తగా చేయండి. ఈ నీటిని వడకట్టి, చల్లారనివ్వండి. ఆపై దానిని టోనర్‌గా ఉపయోగించండి. కాటన్ బాల్‌తో దీన్ని ముఖానికి అప్లై చేయండి. ఇది రంధ్రాల బిగుతుగా ఉంచుతుంది, సహజమైన కాంతిని ప్రోత్సహిస్తుంది.

# ఎలుకలు పారిపోతాయ్







ఇంట్లో ఎలుకలుంటే.. పెద్ద తల నొప్పిగా మారతాయ్. దుస్తులు, విలువైన డాక్యుమెంట్లు, బుక్స్, వైర్లను కొరికి నాశనం చేసేస్తుంటాయ్. ఇంట్లో ఉన్న చెక్కలను సైతం కొరికి వేస్తాయి, పండ్లు, కూరగాయలు వేటినీ మిగల్చవు. ఎలుకలు అనారోగ్యాలను వ్యాప్తి చేస్తాయి. అందుకే ఎలుకల బెడదను ఎంత త్వరగా వదిలించుకుంటే.. అంతమంచిది. ఇంటి నుంచి ఎలుకలను తరిమికొట్టడానికి మార్కెట్లో దొరికే కెమికల్స్ వాడుతుంటారు. అయితే వీటి కారణంగా కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, కొన్ని న్యాచురల్ టిప్స్ ఎలుకలను ఇంటి నుంచి తరిమికొట్టడానికి తోడ్పడతాయి. ఎలుకలకు మింట్ వాసన పడదు. ఆ వాసనకు ఎలుకలు చిరాకు పడతాయి. మీరు ఎలుకలతో ఇబ్బంది పడుతుంటే.. మింట్ ఆయిల్‌లో ముంచి కాటన్ బాల్స్‌ను ఇంట్లోని వివిధ ప్రదేశాల్లో ఉంచండి. ఇలా చేస్తే.. ఎలుకలు ఇంటిని వదిలి పారిపోతాయి. లవంగం నూనె ఎలుకలకు పడదు. దీని ఘాటైన వాసనకి బయటకు వెళ్లిపోతాయి. అందుకోసం కాటన్‌బాల్స్ తీసుకుని వాటిని లవంగం నూనెలో ముంచి ఇంటి మూలల్లో ఉంచాలి. ఇలా చేస్తే ఎలుకల బాధ తప్పుతుంది. ఉల్లిపాయల వాసనంటే ఎలుకలకు పడదు. ఈ వాసనకు ఎలుకలు చిరాకుపడిపోతాయి. ఆ దరిదాపుల్లోకి రావు. ఇంట్లోనే చిన్న చిన్న కన్నాలు ఉన్న చోట ఉల్లిపాయలను ఉంచండి. ప్రతి రెండురోజులకొకసారి వీటిని మారుస్తూ ఉండాలన్న విషయం మరచిపోకండి. ఇలా చేస్తే.. ఎలుకల సమస్య దూరం అవుతుంది. ఎలుకలు అమోనియా వాసనని తట్టుకోలేవు. లీటరు నీళ్లల్లో కొద్దిగా అమోనియా, లిక్విడ్ డిటర్జెంట్‌లు కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్లో వేసి ఎలుకలు తిరిగే చోట చల్లాలి. ఇలా చేస్తే.. మీ ఇంటి నుంచి ఎలుకలు పారిపోతాయ్. బిర్యానీ ఆకులు.. బిర్యానీ ఆకులు ఎలుకలు తిరిగే ప్రదేశంలో పెడితే.. ఆ స్మెల్‌కు ఆ చుట్టుపక్కల ప్రదేశానికి ఎలుకలు రావు. ఎలుకలు కలరా ఉండలు ఉంచిన ప్లేస్‌కు రావు. కలరా ఉండల నుంచి వచ్చే ఘాటు స్మెల్‌తో ఎలుకలు అటువైపు దరిచేరవు. చెంచా వెల్లుల్లి రసాన్ని అరలీటరు నీటిలో కలిపి గది మూలల్లో స్ప్రే చేస్తే ఎలుకల బెడదను అరికట్టొచ్చు. వంటగది వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. ఇప్పుడు మార్కెట్‌లో ఎలుకల్ని పట్టే ర్యాట్ ప్యాడ్‌లు దొరుకుతున్నాయి. వాటిని ఇంట్లోని మూలలు, అటకలు, చీకటి గదుల్లో పెడితే వాటి జిగురుకి అతుక్కుంటాయి. తర్వాత దూరంగా పడేస్తే సమస్య వదిలిపోతుంది.

# ఎనర్జీ లెవల్స్ పడిపోతాయ్..!






మనం ఏ పని చేయాలన్నా.. శక్తి చాలా అవసరం. మానసికంగా, శారీరకంగా ఎనర్జిటిక్‌గా ఉంటేనే.. మన రోజూ వారీ కార్యక్రమాలు సమర్థవంతంగా చేయవచ్చు. రోజువారీ అలవాట్లు మన శక్తి స్థాయిలను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. రెగ్యులర్ వ్యాయామం, సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచుకోవడం వంటివి మన శక్తి స్థాయిలను మెరుగుపరుస్తాయి. ఈ అలవాట్లు శరీర పనితీరును ప్రోత్సహిస్తాయి, శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి, ఆక్సిజన్ సరఫరాను పెంచుతాయి, శరీర జీవక్రియను ప్రోత్సహిస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు శక్తి స్థాయిలను తగ్గిస్తాయి. ఇవి మీ పనితీరును ప్రభావితం చేస్తాయి. ఈ రోజుల్లో డిజిటల్ స్క్రీన్స్ వాడకం ఎక్కువ అవ్వడం, ఒత్తిడి కారణంగా చాలా మంది నిద్రను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆలస్యంగా నిద్రపోవడం, తగినంత నిద్ర లేకపోవడం వల్ల మన శక్తి స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. మీ ఎనర్జీ లెవల్స్ స్థిరంగా ఉంచుకోవడానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. ప్రతి రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోండి. బిజీలైఫ్ స్టైల్ కారణంగా కొంతమంది ఫుడ్ స్కిప్ చేస్తూ ఉంటారు. అంతేకాదు, ఆహారం మానేస్తే బరువు తగ్గుతాం అనే అపోహలో ఉంటారు. భోజనం మానేస్తే, ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. అలసట, నిస్సత్తువ, నీరసం ఆవహిస్తాయి. మీ ఎనర్జీ లెవల్స్‌ను మెయింటేన్ చేయడానికి.. రోజూ సమతుల్య ఆహారం తీసుకోండి. మీ డైట్‌లో పోషకాలు అధికంగా తీసుకోండి. నిశ్చల జీవనశైలి.. శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల అలసట, నీరసంగా అనిపించవచ్చు. ఎనర్జీ లెవల్స్ పెంచడానికి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. డెస్క్ జాబ్ చేసేవాళ్లు.. గంటకు ఒకసారైనా బ్రేక్ తీసుకోండి. కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. కెఫిన్ శరీరానికి.. తాత్కాలిక శక్తిని అందించగలిగినప్పటికీ, అది ఎక్కువగా తీసుకుంటే డిపెండెన్సీకి దారి తీస్తుంది, మీ శక్తి స్థాయిలను తగ్గిస్తుంది. కాఫీ, కూల్ డ్రింక్స్ వంటి కెఫిన్ డ్రింక్స్‌ను తక్కువగా తీసుకోండి. వీటికి బదులుగా నీళ్లు, హెర్బల్ టీ, పండ్ల రసాలు తీసుకోండి. ఇవి శరీరానికి స్థిరంగా శక్తిని అందిస్తాయి. తగినంత నీరు త్రాగకపోవడం వల్ల డీహైడ్రేషన్‌కు గురవుతారు. ఇది అలసట, శక్తి స్థాయిలు పడిపోవడానికి కారణం అవుతుంది. మీరు రోజూ.. కనీసం 8 గ్లాసుల నీరు కచ్చితంగా తీసుకోవాలి. సూర్యకాంతి తగలకపోతే.. సిర్కాడియన్ రిథమ్‌కు అంతరాయం కలుగుతుంది. ఇది శరీర శక్తి స్థాయిలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మీరు నిద్ర చక్రాన్ని మెయింటేన్ చేయడానికి.. ఉదయం, సాయంత్రం పూట కొంతసేపు ఎండలో ఉండండి. స్వీట్స్, చక్కెర ఆహారాలు ఎక్కువ తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది ఎనర్జీ క్రాష్‌లకు దారితీస్తుంది. శక్తి స్థాయిలను మెయింటేన్ చేయడానికి.. సమతుల్య ఆహారం తీసుకోండి, చక్కెరను పరిమితంగా తీసుకోండి. ఒత్తిడి స్థాయిలు ఎక్కువగా ఉంటే.. శరీరంలో శక్తిని హరిస్తుంది. ఇది మీ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించడానికి ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు వంటి ప్రాక్టిస్ చేయండి.





# ఖాళీ కడుపుతో తాగితే మంచిది










షుగర్.. ఇది ఒకసారి వచ్చిందంటే పూర్తిగా నయం కాదని మనకు తెలుసు. మందులతో, జీవనశైలి మార్పులతో, సమతుల్య ఆహారం తీసుకుంటూ.. దీని కంట్రోల్‌లో ఉంచుకోవటం తప్పించి మరో మార్గం లేదు. డయాబెటిక్ పేషెంట్స్.. దీర్ఘకాలంపాటు రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుకోకపోతే చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం, కిడ్నీలు దెబ్బతినడం వంటి దుష్ప్రభావాలకు దారితీస్తుంది. అందుకే షుగర్ పేషెంట్స్ వారి డైట్ విషయంలో ప్రత్యేక కేర్ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. వారి డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, హెల్తీ ఫ్యాట్ ఫుడ్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు. డయాబెటిక్ పేషెంట్స్ ఉదయం పూట కొన్ని హెల్తీ డ్రింక్స్ తీసుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

నిమ్మరసం నీళ్లు.. షుగర్ పేషెంట్స్ ఉదయం పూట ఖాళీ కడుపుతో.. నిమ్మరసం నీళ్లు తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం వేసి రోజూ తాగండి. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. దాల్చినచెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. మీరు రోజూ ఉదయం పూట దాల్చిన చెక్క టీ తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. కాకరకాయలో ఇన్సులిన్ చర్యను అనుకరించే సమ్మేళనాలు ఉన్నాయి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. షుగర్ పేషెంట్స్ ఉదయం పూట కాకరకాయ జ్యూస్ తాగితే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మెంతుల్లో ఫోలిక్ యాసిడ్, రైబోఫ్లావిన్, రాగి, పొటాషియం, క్యాల్షియం, ఐరన్, మాంగనీసుతో పాటు ఎ, బి6, సి, కె విటమిన్ల వంటి పోషకాలెన్నో ఉంటాయి. షుగర్ పేషెంట్స్‌లో బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి.. మెంతులు ఉపయోగపడుతున్నట్టు భారతీయ వైద్య పరిశోధన మండలి నివేదిక పేర్కొంటోంది. వీటిల్లో నీటిలో కరిగే పీచు దండిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను, పిండి పదార్థాలను గ్రహించుకోవటాన్ని నెమ్మదింపజేస్తుంది. ఇలా రక్తంలో గ్లూకోజు నెమ్మదిగా కలిసేలా చేస్తుంది. ఫలితంగా గ్లూకోజు మోతాదులు అదుపులో ఉంటాయి. మెంతి గింజల్లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. మీరు మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఆ నీటిని తాగవచ్చు. ఉసిరిలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది, దీంతో బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి, ఇమ్యూనిటీని బూస్ట్ చేయడానికి తోడ్పడుతుంది. కలబంద జ్యూస్.. షుగర్ పేషెంట్స్ ఉదయం ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కలబందలో లెక్టిన్లు, ఆంత్రాక్వినోన్స్ ఉంటాయి. వీటిలో సహజంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించే యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గించడమేకాక డయాబెటిస్ అదుపులో ఉంచుతుంది. తులసి ఆకుల్లో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ ఉదయం పూట.. తులసి టీ తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# సయాటికా నొప్పి దూరం అవుతుంది..!





శారీరక అనారోగ్యాన్నైనా, మానసిక సమస్యనైనా దూరం చేసే శక్తి యోగాకు ఉందనడం అతిశయోక్తి కాదు. అందుకే చాలామంది వారి డైలీ వర్క్‌అవుట్ రొటీన్‌లో యోగాను చేర్చుకుంటారు. యోగా మనసుకి, శరీరానికి, మెదడుకి హాయిని ఇస్తుంది. ఒక్కొక్క యోగాసనం ఒక్కో ప్రయోజనాన్ని అందిస్తుంది. వాటిలో వృక్షాసనం ఒకటి. వృక్షం అంటే చెట్టు అని అర్థం. ఈ భంగిమ చెట్టుని పోలి ఉంటుంది. అందుకే దీన్ని వృక్షాసనం అని పిలుస్తారు. వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వృక్షాసనం వేయడానికి ముందుగా.. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్దిగా నొక్కుతున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి రిలాక్స్ అవ్వాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి. మైదా, వరి పిండి బదులు ఈ పిండ్లు వాడితే.. ఆరోగ్యంగా ఉంటారు..! కాళ్ల కండరాలను టోన్ చేస్తుంది.. కాళ్ల కండరాలను టోన్ చేస్తుంది.. వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. కాళ్ల కండరాలు టోన్ అవుతాయి.

రోజూ ఈ ఆసనం ప్రాక్టిస్ చేస్తే.. తొడల నుంచి పాదాల వరకు కండరాలు టోన్ అవ్వడం మీరే గమనిస్తారు. ఒక కాలుపై నిలబడటం వల్ల.. కండరాలు టోన్ అవుతాయి. వృక్షసనం శరీర ఫ్లెక్సిబిలిటీని కూడా మెరుగు పరుస్తుంది. పిరుదుల్లోని కండరాలు దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. జుంబా డాన్స్ చేస్తూ.. హ్యాపీగా, సులభంగా బరువు తగ్గేయండి..!

ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. శరీరం, మనస్సును బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బ్యాలెన్సింగ్ ఆసనం కనుక మనల్ని మనం నియంత్రించు కోగలుగుతాం. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. పని మీద ధ్యాస నిలిపి అనుకున్నది సాధించ గలుగుతారు. ఈ ఆసనం రోజూ చేస్తే.. మన శరీరం చాలా ప్రశాంతంగా, మరింత స్థిరంగా మారుతున్నట్లు మీరు భావిస్తారు. కటి ఎముకలను బలపరుస్తుంది.. ఈ ఆసనంలో శరీర బరువు అంతా ఒక కాలుపై ఉంటుంది. ఇది మీ కటి, తుంటి ఎముకలను బలపరుస్తుంది. తుంటి ప్రాంత ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది.

వృక్షాసనం గర్భాశయం, అండాశయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. వృక్షాసనం వల్ల వెన్నెముక బలపడుతుంది. ఛాతీ విశాలం అవుతుంది. భుజాల సత్తువ పెరుగుతుంది. కటి వలయం ఎముకలు ఓపెన్ అవుతాయి. పిక్కల కండరాలు దృఢమవుతాయి.

సయాటికా నుంచి ఉపశమనం ఇస్తుంది.. సయాటికా నుంచి ఉపశమనం ఇస్తుంది.. వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. సయాటికా నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. సరైన భంగిమలో కూర్చోకపోవడం, జీవనశైలి సమస్యలు, స్లిప్డ్ డిస్క్‌లు వంటి కారణాల వల్ల సయాటికా నొప్పి వస్తుంది. వృక్షాసనం రోజూ వేస్తే.. శరీర భంగిమ మెరుగుపడుతుంది. ఇది సయాటికా నొప్పిని తగ్గిస్తుంది.

వృక్షాసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. ఏకాగ్రత పెరుగుతుంది. ఇది మీ శరీరాన్ని, మనస్సను బ్యాలెన్స్ చేస్తుంది. ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. ఏకాగ్రత పెరుగుతుంది. ఏకాగ్రతలో ఇబ్బందిగా ఉన్న అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజార్డర్ ఉన్న వ్యక్తులలో ఏకాగ్రతను పెంపొందించడానికి వృక్షాసన ప్రయోజనకరంగా ఉంటుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. వృక్షాసనం అనేక ప్రయోజనాలు అందిస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు ఉన్న వాళ్ళు దీన్ని వేయకపోవడమే మంచిది. హైపర్‌టెన్షన్, మైగ్రేన్, నిద్రలేమి, తలనొప్పి, కాళ్లు, చేతులు, వీపుపై గాయాలు ఉన్న వ్యక్తులు నిపుణులను సంప్రదించి ఈ ఆసనం వేయాలి.


# గూగుల్ పే ద్వారా రూ.12 లక్షల వరకు లోన్స్.. ఇలా ఈజీగా అప్లై చేసుకోండి.

ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర ఖర్చులతో అనేక మంది కూడా ఆర్థిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ క్రమంలో లోన్స్ తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇలాంటి సందర్భాల్లో గూగుల్ పే ద్వారా ఈజీగా రూ.12 లక్షల వరకు లోన్స్ తీసుకునే ఛాన్సుంది. అది ఎలా అనేది ఇక్కడ చూద్దాం.

ప్రస్తుత జీవనశైలిలో అనేక మందికి ఆర్థిక అవసరాలు క్రమంగా పెరుగుతున్నాయి. సేవింగ్స్ చేసే ధోరణి క్రమంగా తగ్గుతోంది. ఇలాంటి క్రమంలో ఏదైనా పెద్ద మొత్తంలో నగదు కావాలంటే లోన్స్ కోసం అనేక యాప్స్ ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి వారికి గూగుల్ పే ఈజీగా లోన్స్ అందిస్తోంది. రూ.30,000 నుంచి రూ.12 లక్షల వరకు లోన్లు తీసుకునే అవకాశం ఇస్తోంది. అయితే గూగుల్ పే నేరుగా రుణాలను అందించదు. భారతదేశంలోని ప్రముఖ బ్యాంకులతో భాగస్వామ్యం ద్వారా తక్షణ వ్యక్తిగత రుణాలను అందిస్తోంది.

### వడ్డీ రేటు 10.50% నుంచి

ఈ క్రమంలో బ్యాంకు శాఖల చుట్టూ తిరిగే పనిలేకుండా గూగుల్ పే ద్వారా ఈజీగా లోన్స్ తీసుకోవచ్చు. తక్కువ డాక్యుమెంటేషన్‌తో వీటిని ఈజీగా పూర్తి చేసుకోవచ్చు. ఈ రుణాలు ప్రత్యేకంగా తక్షణ అవసరాల కోసం రూపొందించబడ్డాయి. పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, టూర్లు లేదా అప్పటికప్పటి ఖర్చులు ఏవైనా కావచ్చు. మీరు Google Pay నుంచి రుణం తీసుకుంటే




10.50% నుంచి 15% వరకు వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. మీ క్రెడిట్ స్కోరు ఆధారంగా వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది.




# మార్కెట్లకు స్వల్ప నష్టాలు

ముంబయి: దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. మదుపర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరకు స్వల్పంగా నష్టపోయాయి.

ఈ ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. మదుపర్ల లాభాల స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచీ.. ఒక దశలో 79,879 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు కాస్త తేరుకుని 46.14 పాయింట్ల స్వల్ప నష్టంతో 80,242.24 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 47 పైసలు పెరిగి 84.49గా కొనసాగుతోంది. నిఫ్టీలో మారుతి సుజుకీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు రాణించగా.. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియల్టీ సూచీ 2 శాతం పెరగ్గా.. మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర కుంగాయి.

# చాట్‌జీపీటీకి పోటీగా మెటా ఏఐ యాప్..




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఓపెన్‌ఏఐ సంస్థ చాట్‌జీపీటీ చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఏఐ యాప్‌ను లాంచ్ చేసింది. ప్రత్యేక ఫీచర్లతో ఈ అప్లికేషన్‌ను తీసుకొచ్చినట్లు కంపెనీ పేర్కొంది.

లామా 4 లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించిన కొత్త ఏఐ యాప్‌ను మెటా లాంచ్ చేసింది. ఈ ఏఐతో మాట్లాడటం మరింత సులభమని తెలిపింది. ఎటువంటి ప్రశ్నలకైనా సునాయాసంగా సమాధానం చెప్పగలదని కంపెనీ తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, ఫేస్‌బుక్‌లో ప్రతిరోజూ చాలామంది మెటా ఏఐని వినియోగిస్తున్నారు. ఈ యూజర్లకు మెరుగైన ఫీచర్లను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్లికేషన్‌ను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లకూ ఈ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. మెటా ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో చాట్‌బాట్‌తో సంభాషిస్తూ డివైజ్‌లో ఇతర యాప్‌లు ఉపయోగించొచ్చు. అంటే మల్టీటాస్కింగ్ చేయొచ్చన్నమాట. ఇకపోతే మైక్రోఫోన్ ఆన్‌లో ఉందని తెలియజేసేందుకు స్క్రీన్‌పై ఓ ఐకాన్ ఉంటుంది. ఈ ఏఐ అసిస్టెంట్‌తో ఇమేజ్ జనరేషన్, ఎడిటింగ్ ఫీచర్లను కలిగిఉంటుంది. అయితే దీనికోసం టెక్ట్స్ లేదా వాయిస్ ఏ రూపంలో నైనా ప్రాంప్ట్‌ను అందిచవచ్చు. ఫుల్-డ్యూప్లెక్స్ స్పీచ్ టెక్నాలజీతో రూపొందించిన వాయిస్ డెమోను కూడా మెటా పరిచయం చేసింది. ఈ టెక్నాలజీ సహజమైన సంభాషణలపై శిక్షణ పొందిందని.. ప్రశ్నలకు సమాధానాలు నేరుగా వాయిస్ రూపంలో అందిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం ఈతరహా సేవలు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇదిలాఉండగా.. మెటా తన ఏఐ పవర్డ్ రే-బాన్ స్మార్ట్ గ్లాసెస్‌ను భారత్‌లో లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు తన ఏఐ వెబ్ వెర్షన్‌కు మెరుగులద్దుతోంది.



# వన్నె తగ్గిన పసిడి..
## 15 శాతం పడిపోయిన డిమాండ్

అధిక ధరల కారణంగా పసిడి వన్నె తగ్గింది. జనవరి-మార్చి మధ్య కాలంలో డిమాండ్ 15 శాతం పడిపోయి, 118.1 టన్నులకు చేరిందని బుధవారం ప్రపంచ స్వర్ణ మండలి వెల్లడించింది. ధరలు ఎక్కువగా ఉండటంతో విలువపరంగా చూసుకుంటే 22 శాతం పెరిగి, రూ.94,030 కోట్లకు చేరినప్పటికీ.. డిమాండ్ మాత్రం తగ్గింది. 2025లో భారత గోల్డ్ డిమాండ్ 700 టన్నుల నుంచి 800 టన్నుల మధ్యలో ఉంటుందని డబ్ల్యూజీసీ అంచనా వేసింది.

ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 25 శాతం పెరిగింది. ప్రస్తుతం కాస్త దిగొచ్చిందికానీ.. ఒక దశలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.లక్ష కూడా దాటేసింది. ఈ పరిణామాలు కొనుగోలుపై ప్రభావం చూపింది. అయితే అక్షయ తృతీయ, పెళ్లిళ్ల సీజన్ కొనుగోళ్ల సెంటిమెంట్‌కు మద్దతు ఇస్తూనే ఉందని డబ్ల్యూజీసీ ఇండియా సీఈఓ సచిన్ జైన్ తెలిపారు. రికార్డు ధరల కారణంగా వినియోగదారులు చిన్నపాటి, తేలికైన ఆభరణాల వైపు మొగ్గుచూపుతున్నారు. కొందరేమో ధర తగ్గుతుందని వేచి చూస్తున్నారు. అయితే వివాహాల కారణంగా డిమాండ్ కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావిస్తున్నారు. దాంతో బంగారు కడ్డీలు, నాణేలకు డిమాండ్ కనిపిస్తోంది. అదే సమయంలో ఆభరణాల డిమాండ్ మొదటి త్రైమాసికంలో 25 శాతం తగ్గి, 71.4 టన్నులకు చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో 95.5 టన్నులుగా ఉంది.

కాగా.. అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. గతేడాది అక్షయ తృతీయ రోజున 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ98,500 ఉండగా.. ప్రస్తుతం రూ.లక్ష సమీపంలో ఉంది. వెండి కిలో ధర కూడా రూ.108,000 నుంచి ప్రస్తుతం రూ.109,800కు పెరిగింది.

### అక్షయ తృతీయ వ్యాపారం.. రూ.16,000 కోట్లు! కెయిట్ అంచనా

దిల్లీ: అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. ధరలు బాగా పెరగడం వల్ల ఈఏడాది వినియోగదారు గిరాకీపై ప్రభావం పడొచ్చ'ని ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ ఫెడరేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు.



# రెస్టరంట్ రంగంలో 1.50 కోట్ల ఉద్యోగాలు.. NRAI అంచనా

ప్రభుత్వం 'పరిశ్రమ' హోదా, GSTపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను మంజూరు చేస్తే, రెస్టరంట్ రంగం..2028 నాటికి 1.50 కోట్ల ఉద్యోగాలను సృష్టించగలదని NRAI అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఈ రంగంలో 85 లక్షల మంది పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని నేషనల్ రెస్టరంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు 'జోరావర్ కల్రా' ఈరోజు(బుధవారం) తెలిపారు. దేశవ్యాప్తంగా 5 లక్షల రెస్టరంట్లకు NRAI ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన అన్నారు. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్లు వారి సొంత ప్రైవేట్-లేబుల్ బ్రాండ్‌లతో త్వరిత-వాణిజ్య రంగంలోకి ప్రవేశించడంపై రెస్టరంట్ల పరిశ్రమ విభేదిస్తోందని ఆయన తెలిపారు. ఈ చర్య న్యాయమైన పోటీని దెబ్బతీస్తుందని, స్వతంత్ర రెస్టరంట్లకు హాని కలిగిస్తుందని NRAI వాదిస్తోంది. ఆహార బిల్లులపై తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీని విధించడాన్ని వ్యతిరేకిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ NRAI, ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టరంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియాతో సహా రెస్టరంట్ సంస్థల పిటిషన్లను మే 9న విచారించడానికి దిల్లీ హైకోర్టు నిర్ణయించింది.

# మైక్రోసాఫ్ట్‌లో 30% కోడింగ్ ఏఐ రాస్తోంది : సత్య నాదెళ్ల



ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కృత్రిమ మేధ వినియోగంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కంపెనీకి సంబంధించి 30 శాతం కోడింగ్‌ను కృత్రిమ మేధ సాయంతోనే రాస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌తో జరిపిన సంభాషణలో ఈ విషయాన్ని వెల్లడించారు.

మంగళవారం కాలిఫోర్నియాలోని మెన్లో పార్క్‌లో నిర్వహించిన మెటా లామా ఏఐ డెవలపర్ కార్యక్రమంలో పాల్గొన్న నాదెళ్ల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడారు. కంపెనీకి సంబంధించి 20 నుంచి 30 శాతం కోడ్‌ను కృత్రిమ మేధతోనే రూపొందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యత కోసం ఏఐ ఆధారిత టూల్స్‌పై ఆధారపడటం పెరుగుతోందన్నారు. క్రమంగా వీటి వినియోగం అధికమవు తోందన్నారు. మెటా లామా మోడల్‌పై మాట్లాడిన జుకర్‌బర్గ్.. త్వరలో మరిన్ని ఏఐ మోడళ్లను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.

# ఏఐ ఫీచర్స్‌తో మోటోరోలా ఎడ్జ్ 60 ప్రో



ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ మోటోరోలా వరుస స్మార్ట్‌ఫోన్‌లను భారతీయ మార్కెట్‌లోకి విడుదల చేస్తోంది. ఇప్పటికే మోటోరోలా ఎడ్జ్ 60, మోటోరోలా ఎడ్జ్ 60 స్టైలస్ ఫోన్లను తీసుకొచ్చిన సంస్థ ఇప్పుడు ప్రీమియం ధరల శ్రేణిలో సరికొత్త ఫీచర్లతో మోటోరోలా ఎడ్జ్ 60ప్రోను విడుదల చేసింది.

మోటోరోలా ఎడ్జ్ 60ప్రో 6.7 అంగుళాల 1.5 ప్యానల్, 120Hz రీఫ్రెష్ రేటు కలిగిన డిస్‌ప్లేతో వస్తోంది. హెచ్‌డీఆర్10ంను సపోర్ట్ చేస్తుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌ను కలిగి ఉండటం విశేషం. ఎండలోనూ స్క్రీన్ ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడొచ్చు. ఇక ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎక్స్‌ట్రీమ్ ప్రాసెసర్‌ను ఉపయోగించారు. పదహారు 5జీ బ్యాండ్స్‌ను ఇది సపోర్ట్ చేస్తుంది. అవుటాఫ్‌ది ది బాక్స్ ఆండ్రాయిడ్ 15తో ఈ ఫోన్ పని చేస్తుంది. మూడేళ్ల పాట్లు ఓఎస్ అప్‌డేట్స్, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇస్తామని మోటోరొలా హామీ ఇస్తోంది. ఇక కెమెరాల విషయానికొస్తే వెనకవైపు 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా, 10 మెగాపిక్సెల్ టెలిఫొటోలెన్స్, 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరాలను ఇచ్చారు. అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా మ్యాక్రో కెమెరాగానూ పనిచేస్తుంది. టెలి ఫొటోలెన్స్ కెమెరాను ఉపయోగించి, 3ఎక్స్ వరకూ ఆప్టికల్ జూమ్, 50ఎక్స్ వరకూ సూపర్ జూమ్‌తో ఫొటోలను తీయొచ్చు. ఇక సెల్ఫీల కోసం ముందువైపు 50 మెగాపిక్సెల్ కెమెరాను ఇచ్చారు.

ఇక ధర విషయానికొస్తే 8జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.29,999 కాగా, 12జీబీం256జీబీ వేరియంట్ ధరను రూ.33,999గా నిర్ణయించారు. ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులపై రూ.1500 నుంచి రూ.1000 వరకూ డిస్కౌంట్ లభిస్తోంది. ఫ్లిప్‌కార్ట్, మోటోరొలా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ఫోన్లను కొనుగోలు చేయొచ్చు.

# కోరమాండల్ లాభం రూ.578 కోట్లు

హైదరాబాద్: కోరమాండల్ ఇంటర్నేషనల్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఏకీకృత ఖాతా ప్రకారం రూ.5,114 కోట్ల ఆదాయాన్ని, రూ.578.46 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు క్రితం ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.3,996 కోట్లు, నికర లాభం రూ.164 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోలిస్తే ఆదాయం 28 శాతం, నికర లాభం 252 శాతం మేరకు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయం రూ.24,444 కోట్లు, నికర లాభం రూ.2,055 కోట్లుగా నమోదయ్యాయి. 2023-24లో ఆదాయం రూ.22,290

కోట్లు, లాభం రూ.1,641గా నమోదయ్యాయి. జిప్సం ఆధారిత నిర్మాణ సామగ్రి ఉత్పత్తి కోసం కోరమాండల్ కెమికల్స్‌లో రూ.65 కోట్ల వరకూ ఈక్విటీ పెట్టుబడులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఫలితాల సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎస్.శంకరసుబ్రమణియన్ మాట్లాడుతూ.. విక్రయాలు పెరగడంతో ఆదాయాల్లో వృద్ధి కనిపించిందని పేర్కొన్నారు. మహారాష్ట్ర, తమిళనాడుల్లోనూ రిటైల్ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన 100 కేంద్రాలతో కలిసి మొత్తం 900 విక్రయ కేంద్రాలున్నాయని పేర్కొన్నారు.



# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

హైదరాబాద్: పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే పాశమైలారం ప్రమాదం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజమెత్తారు. పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై మాజీ మంత్రి, హరీష్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేపాశమైలారం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడినవారిని హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఐదు గంటలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 150 మంది వరకు కార్మికులు ఉన్నారని, అయితే ఇప్పటివరకు 60 మంది ఆచూకీ లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అస్పత్రిలో 11 మంది గాయపడిన వారు చికిత్స పొందుతుండగా.. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని.. దీనికోసం జిల్లాకు చెందిన ఎస్పీ, కలెక్టర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి.. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా, ఈ ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు తమ బంధువుల ఆచూకీ లేక ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు.

# స్వామినాథన్ సిఫార్సులపై నిర్లక్ష్యం!

దేశంలో ఉత్పత్తికి సంబంధించిన అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం. అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యధాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు అయ్యాయి. కానీ రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు దాటాయి. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే ,ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో బలయ్యారు. దీనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు. దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అ బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టుకొస్తున్నారు. దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో

వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారి పోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మక మైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి.

వ్యయసాయానికి ప్రధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి.

అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధికి బాటవేయాలి. అలాగే ఈ రంగాలకు విరివిగా తక్కువ వడ్డీలకేరుణాలు ఇవ్వాలి. అప్పుడే వ్యవసాయరంగం కూడా పురోగించగలదు. నిరుద్యోగ సమస్యా తీరగలదు. దేశీయంగా వాణిజ్య పంటలకు ఎగుమతి ప్రోత్సాహకాలను కూడా అందించగలగాలి. బహుముఖంగా అభివృద్ధి చేస్తేనే అటు వ్యవసాయం పురోగమించగలదు. ఇటు నిరుద్యోగం మాసిపోగలదు.

## బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం



న్యూఢిల్లీ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది.

బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యూనల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

# కలవరపెడుతున్న వర్షాభావ పరిస్థితులు

### నదుల అనుసంధానంపై కానరాని చిత్తశుద్ధి

### పర్యావరణ పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం

న్యూఢిల్లీ: వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు.

గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధా నించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న

సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది

రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపని గా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా

లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.


# దేశంలో విస్తారంగా వర్షాలు

దిల్లీ: రుతుపవన ప్రభావంతో దేశంలో సోమవారం విస్తృతంగా వర్షాలు కురిశాయి. దీంతో దేశ రాజధాని దిల్లీతోపాటు ఉత్తర భారతంలో అనేక ప్రాంతాల్లోని ప్రజలకు వేసవి తాపం నుంచి ఉపశమనం లభించింది. రానున్న ఆరు నుంచి ఏడు రోజుల వరకూ ఈశాన్య, మధ్య, తూర్పు భారతావనిలో చాలా చోట్ల భారీ వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. వరద పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉన్న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, ఝార?ండ్ రాష్ట్రాల్లో పలుచోట్ల రెడ్ అలర్ట్ ప్రకటించారు. రానున్న నెల రోజుల్లో తెలంగాణ సహా దేశంలోని చాలా ప్రదేశాల్లో సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సోమవారం వెల్లడించింది. అయితే ఈశాన్య, తూర్పు భారతాలతో పాటు దక్షిణాదిలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం కురుస్తుందని వెల్లడించింది.మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు పలుచోట్ల విధ్వంసం సృష్టించాయి. భవనాలు కుప్పకూలాయి, కొండచరియలు విరిగి పడి రహదారులు మూసుకుపోయాయి. చంబా, కాంగ్రా, కులూ, మండీ, శిమ్లా, సోలన్, సిర్మోర్ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో వరద ముప్పు పొంచివుందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఒడిశాలో ప్రధాన నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. బాలాసోర్, మయూర్‌భంజ్ జిల్లాల్లో సుబర్ణరేఖ, బుద్ధబలంగ్, జాలక, సోనో నదులు పొంగిపొర్లుతున్నాయి.

సుబర్ణరేఖ ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది. బాలాసోర్, మయూర్‌భంజ్ ప్రాంతాల్లో సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

దేశ రాజధానిలో తేలిక నుంచి ఒక మోస్తరు వరకూ వర్షాలు కురిశాయి. చండీగడ్‌తో పాటు పంజాబ్, హరియాణాలలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా వర్షాలు కురిశాయి. ఈసారి నైరుతి రుతు పవనాలు సాధారణం కంటే ముందుగానే దేశవ్యాప్తమయ్యాయి.

## ఇంజినీరింగ్ పేమెంట్ సీట్ల భర్తీ వివరాలు ఎందుకివ్వరు?




హైదరాబాద్: ఇంజినీరింగ్ కోర్సుల్లో యాజమాన్య కోటా(బి కేటగిరీ) కింద పేమెంట్ విధానంలో భర్తీ చేసిన సీట్ల వివరాలు ఇచ్చేందుకు పది ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు నిరాకరించాయని, వాటి నుంచి సమాచారం ఎందుకు తీసుకోలేకపోయారని రాష్ట్ర ఉన్నత విద్యామండలిని సమాచార కమిషన్ నిలదీసింది. వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీచేసింది. సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత సదరు కళాశాలల ప్రిన్సిపాళ్లపైనా ఉందని గుర్తుచేసింది. రాష్ట్రంలోని పది ఇంజినీరింగ్ కళాశాలల్లో గతేడాది(2024-25) బీటెక్‌లో బి-కేటగిరీలో భర్తీ అయిన పేమెంట్ సీట్లు, దరఖాస్తు చేసిన విద్యార్థుల ర్యాంకులు, వారు చెల్లించిన రుసుములు.. వాటి తాలూకూ బ్యాంకు ఖాతాల వివరాలు, ఎంపికైన వారి మెరిట్ జాబితా తదితర వివరాలు ఇవ్వాలంటూ సమాచార హక్కు(స.హ) చట్టం కింద కిరణ్‌కుమార్‌పాటు మరికొందరు.. ఉన్నత విద్యామండలి ప్రజా సమాచార అధికారి(పీఐవో)కి గత ఏడాది డిసెంబరులో దరఖాస్తు చేశారు. ఆయా వివరాలు తమ వద్ద లేవని పేర్కొంటూ సదరు దరఖాస్తును మండలి ఆయా కళాశాలలకే పంపింది.దరఖాస్తుదారులు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలకు సూచించింది. అయినప్పటికీ ఏ ఒక్క యాజమాన్యమూ స్పందించలేదు. అనంతరం మండలి సూచన మేరకు దరఖాస్తుదారులు ఆయా వివరాలు ఇవ్వాలంటూ విడివిడిగా కళాశాలలకే దరఖాస్తు అందించినా స్పందన లేదు. ఈ నేపథ్యంలో వారు మళ్లీ రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషన్ ఉన్నత విద్యా మండలి తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసింది. 'నిబంధనల ప్రకారం సీట్ల భర్తీ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రతి ఇంజినీరింగ్ కళాశాల ఆయా వివరాలన్నీ మండలికి అందజేయాలి. అలా జరిగి ఉంటే అడిగిన వెంటనే సంబంధిత సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించి ఉండాలి. అలా ఎందుకు జరగలేదు. సమాచారం ఇవ్వాలంటూ స.హ చట్టం దరఖాస్తును నేరుగా కళాశాలల యాజమాన్యాలకు ఎలా పంపుతారు. బి-కేటగిరీ సీట్ల భర్తీకి అనుసరించిన విధానం ఏమిటి?' తదితర వివరాలు ఇవ్వాలంటూ మండలికి నోటీసులు జారీచేసినట్లు రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్యరెడ్డి 'ఈనాడు'కు చెప్పారు.కళాశాల ప్రిన్సిపల్‌ను పీఐవోగా గుర్తించావర్సిటీకి అనుబంధంగా ఉన్న ప్రతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌ను ప్రజా సమాచార అధికారి(పీఐఓ)గా గుర్తిస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనే 2010లో అనంతపురం జేఎన్‌టీయూ ఆదేశాలు జారీచేసిందని ఈ సందర్భంగా అయోధ్యరెడ్డి స్పష్టంచేశారు.



# రాజాసాబ్‌ను కిరణ్ అబ్బవరం కాపీ కొట్టాడా?

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కె రాంప్.. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు. ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ÷ర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు. ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. కిరణ్ అబ్బవరం ? చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'ఎస్ఆర్ కళ్యాణమండపం', 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలు మంచి స్పందన పొందాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమయ్యారు. రాంప్ చిత్రం 2025లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మాస్ కామెడీ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ఈ సినిమా మంచి హైప్‌ను సొంతం చేసుకుంటోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. మరి కిరణ్ అబ్బవరం ఈసారి బాక్సాఫీస్ దగ్గర ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి. ఇక ఇదిలా ఉంటే కిరణ్ అబ్బవరం సతీమణి రహస్య గోరఖ్ ఈ ఏ డాది మేలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే.



# సెంటిమెంట్‌తో పాటు ఎమోషన్స్

తమ్ముడు చిత్రంపై దర్శకుడు శ్రీరామ్ వేణు సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ 'తమ్ముడు'. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తమ్ముడు' సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను డైరెక్టర్ శ్రీరామ్ వేణు వివరించారు. 'తమ్ముడు' సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్ లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు గారు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది 'తమ్ముడు'లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. 'తమ్ముడు' కథ విని దిల్ రాజు గారు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. తమ్ముడు' ప్రమోషన్స్ లో అందరూ పాల్గొంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ బిజీ వల్ల నేను ఎక్కువగా పార్టిసిపేట్ చేయలేకపోతున్నా. ప్రమోషన్స్ కు డైరెక్టర్స్ లీడ్ తీసుకోవడం అనేది ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మేమూ అదే ఫాలో అవుతున్నాం. ఒక గర్వం నిలబడటానికి జరిగిన యుద్ధమే తమ్ముడు మూవీ.

# జూలై 11న మిరపకాయ్ రీ రిలీజ్

మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్స్‌తో పాటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది మరో క్యారెక్టర్.. రిచా గంగోపాధ్యాయ్ ఫ్రెండ్ పాత్రలో కనిపించిన స్నిగ్ధ. నటనా శైలితో పాటు తన ప్రత్యేకమైన



వాయిస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న స్నిగ్ధ, అప్పట్లో బాగా పాపులర్ అయ్యింది. తాజాగా 'మిరపకాయ్' రీ-రిస్ట్ ప్రకటన వెలువడిన నేపథ్యంలో, స్నిగ్ధ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మాస్ రాజా రవితేజ కుమ్మేసిన బ్లాక్‌బస్టర్ 'మిరపకాయ్' మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. తప్పకుండా చూడండి!' అంటూ ఆమె ఓ పోస్ట్ కూడా చేసింది. అయితే ఆమె పూర్తిగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది.

# అదిరిపోయేలా హరిహర వీరమల్లు ట్రైలర్

కింగ్‌డమ్ మూవీ చూసాక చెప్పండి హైట్ క్రియేట్ చేసిన నిర్మాత నాగవంశీపవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారి నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలుత జూన్ 12న విడుదల కావాల్సిన ఈ చిత్రం, కొన్ని కారణాల వల్ల జూలై 24కు వాయిదా పడింది. అయితే ఈ లోపు అభిమానుల్లో ఉత్సాహం పెంచేందుకు జూలై 3న ట్రైలర్‌ని విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ ట్రైలర్‌పై నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీరు ఏమి ఊహిస్తున్నారో నాకు తెలియదు? కానీ జూలై 3న రండి. మీకో పెద్ద సర్‌ప్రైజ్ ఉంది! హరిహర వీరమల్లు ట్రైలర్ అసాధారణంగా ఉంటుంది. మీరు గతంలో ఎప్పుడు పవన్‌ని చూడని విధంగా చూస్తారు.




అంతేకాదు దానిని ఫీల్ అవుతూనే దానిని గురించి చర్చిస్తారంటూ హైప్ క్రియేట్ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఫ్యాన్స్ లో ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పవన్ కళ్యాణ్ యాక్షన్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా ఉంటుందో చూడాలని వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ ఇందులో ఓ పోరాట యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ గా ఎం.ఎం. కీరవాణీ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయిన ఈ సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్, గ్రాండ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, తెలుగు ప్రేక్షకులకే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు నిర్మాత నాగ వంశీ తాజాగా విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' సినిమా గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై నాగ వంశీ స్పందిస్తూ..'కింగ్‌డమ్‌కు సంబంధించి ఏ పోస్ట్ చేసినా ట్రోల్స్ వస్తున్నాయనేది నిజం. కాకపోతే నన్ను నమ్మండి? సినిమా విడుదలయ్యాక, వెండితెరపై అద్భుతం చూపించేందుకు మా టీమ్ ఎంతో కష్టపడుతోంది. ఈ మూవీ చూసిన తర్వాత మీరు ఫీల్ అయ్యే అనుభవం అసాధారణంగా ఉంటుంది అని తెలిపారు.

# పూరీ,ఛార్మితో కలసిపోయిన జెబిఎన్


టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ సినిమా వస్తుంది. డబుల్ ఇస్మార్ట్ వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైనా హిట్ కొట్టాలని పట్టుదలగా ఉన్నాడు పూరి. ఈ నేపథ్యంలో సేతుపతితో సినిమా కోసం కథ చాలా పవర్ఫుల్ గా రెడీ చేశాడని టాక్ ఉంది. పూరి, విజయ్ సేతుపతి కాంబోలో మొదటి సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ టబూ, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



విజయ్ సేతుపతి సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ సినిమాను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఛార్మి, పూరి జగన్నాథ్ సంయుక్తంగా నిర్మాణం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో మరొక నిర్మాత వచ్చి చేరాడు. జేబీ మోషన్ పిచర్స్ అధినేత జెబి నారాయణ నిర్మాతగా పూరి సేతుపతి సినిమా కోసం పూరి కనెక్ట్స్ తో చేతులు కలిపారు. ఈ విషయాన్నీ అధికారికంగా ప్రకటించింది టీమ్. భారీ కాస్టింగ్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి విష్ణు రెడ్డి సీఈఓగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో బిజీగా ఉన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుంది. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'బెగ్గర్' తో పాటు 'భవతి బిక్షామ్ దేహి' అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉన్నాయి.

# అల్లరి నరేశ్ ఆల్కహాల్

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్స్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,